వేలాలలో భక్తుల రద్దీ

వేలాల ఆలయం వద్ద మల్లికార్జునస్వామి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

జైపూర్, ఫిబ్రవరి 27: మహాశివరాత్రిని పురస్కరించుకుని వేలాలలో నిర్వహిస్తున్న జాతరలో రెండవ రోజు గురువారం భక్తుల రద్ది కొనసాగింది. గుట్టపైన మొక్కులు చెలించుకున్న భక్తులు మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు ఉదయం నుంచే క్యూలైన్లలో బారులు తీరారు. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు పటిష్టమైన బందోబస్తు చర్యలు తీసుకున్నారు. కంట్రోల్ రూంను ఏర్పాటు చేసి జాతర జరుగుతున్న ప్రదేశాలు, ఆలయం, రద్దీ ఉన్న ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్ , జైపూర్ ఏస్ఐ శ్రీధర్‌తో పాటు ఆలయ ఈవో రమేశ్, సిబ్బంది భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూశారు.

వేలాల గుట్టపై అగ్ని ప్రమాదం

వేలాల గుట్టపై మంటలను ఆర్పివేస్తున్న అటవీ సిబ్బంది

జైపూర్ మండలంలోని వేలాల గుట్టపై అటవీ ప్రాంతంలో బుధవారం రాత్రి అగ్గి అంటుకుని మంటలు చెలరేగాయి. విషయం తెలుసుకున్న అటవీ సిబ్బంది ఫైర్ బ్లోయర్‌తో ఆర్పివేసినట్లు వేలాల బీట్ ఆఫీసర్ శ్రీధర్ తెలిపారు. మహాశివరాత్రి జాతరకు వచ్చిన భక్తులు వేలాల గుట్టపై బోనాలు వండి పొయ్యిలో మంటలను ఆర్పకపోవడం, దీపాలు దొర్లడంతోనే ప్రమాదం జరిగి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. వెంటనే స్పందించి ఫైర్‌బ్లోయర్‌తో ఆర్పివేసిన సిబ్బందిని ఎఫ్ఆర్వో రత్నాకర్‌రావు, ప్లాంటేషన్ మేజేజర్ సురేశ్‌కుమార్, సెక్షన్ అధికారి భగవంత్‌రావు అభినందించారు. జాతరకు విచ్చేస్తున్న భక్తులు వంటల అనంతరం ఆ మంటలు ఆర్పివేయాలని తెలిపారు. బీడీ సిగరేట్ అటవాటు ఉన్నవారు కూడా తాగి నిర్లక్ష్యంగా పారేయవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ అడవుల్లో అగ్ని ప్రమాద నివారణకు సహకరించాలని కోరారు.

పెద్దపేటలో ఘనంగా పావురాజేశ్వరుడి జాతర

దండేపల్లి, ఫిబ్రవరి 27: మండలంలోని పెద్దపేట గ్రామ సమీపంలో మహాశివరాత్రి మరుసటి రోజు నిర్వహించే యాదవ కులస్తుల ఆరాధ్యదైవమైన పావురాజేశ్వరుడి(పావురాయుడి)జాతర గురువారం ఘనంగా జరిగింది. దండేపల్లి మండలం నుంచే కాక చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి సుమారు 5వేల మంది భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం వద్ద జాతరలో పలు రకాల దుకాణాలు వెలిశాయి.

అటవీ అధికారులపై దాడికి యత్నించిన వారిపై కేసు

భీమారం, ఫిబ్రవరి 27 : అటవీశాఖ అధికారులపై దాడికి యత్నించిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కే శ్వేత తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం..మంచిర్యాల రేంజ్ దాంపూర్ బీట్ పరిధిలో అటవీ ప్రాంతంలోని వాగు నుంచి మంగళవారం రాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా అటవీశాఖ బీట్ అధికారి గడికొప్పుల భానేశ్ అడ్డుకున్నారు. దీంతో బూర్గుపల్లికి చెందిన భూక్యా రాజ్‌కుమార్ నాయక్, అతని సోదరులు భూక్యా శ్రీనివాస్ నాయక్, భూక్యా బలరాం నాయక్, బంధువులు భూక్యా అనిల్ నాయక్, భూక్యా రాజేశ్ నాయక్ , దేవ్ నాయక్, దరవాత్ వంశీతో కలిసి విధులకు ఆటంకం కలిగించి, దూరుసుగా ప్రవర్తించి తన బైక్‌ను ట్రాక్టర్‌తో ఢీ కొట్టి దాడికి యత్నించి, బలవంతంగా ట్రాక్టర్‌ను తీసుకుని వెళ్లారని తెలిపారు. గురువారం బీట్ అధికారి భానేశ్ ఇచ్చిన ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గోదావరిలో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

కోటపల్లి, ఫిబ్రవరి 27 : కోటపల్లి మండలం పారుపల్లికి చెందిన రాదండి రాజేశ్(50) గోదావరి నదిలో స్నానానికి వెళ్లి గల్లంతు కాగా గురువారం అతని మృతదేహం గురువారం లభ్యమైంది. శివరాత్రి సందర్భంగా గోదావరి నదికి పుణ్యస్నానానికి వెళ్లిన రాజేశ్ ఎర్రాయిపేట గ్రామ సమీపంలోని గోదావరి నదిలో గల్లంతయ్యాడు. కోటపల్లి ఎస్ఐ రాజేందర్ ఆధ్వర్యంలో నదిలో గజ ఈత గాళ్లతో గాలింపు చర్యలు చేపట్టగా గురువారం మధ్యాహ్నం రాజేశ్ ఆచూకీని కనుగొన్నారు. మృతదేహాన్ని చెన్నూర్‌కు తరలించి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ రాజేందర్ వివరించారు.

అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం పట్టివేత

భట్టుపల్లిలో బెల్టు షాపులో పట్టుకున్న మద్యం కార్టన్లు

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 27: కాగజ్‌నగర్ మండలంలోని భట్టుపల్లిలో బెల్టు షాపులో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం గురువారం పట్టుకున్నారు. రూరల్ సీఐ శ్రీనివాస రావు, రూరల్ ఎస్ఐ సందీప్ తెలిపిన వివరాల ప్రకారం భట్టుపల్లిలో అన్నదమ్ములు రమేశ్, ప్రభాకర్ అక్రమంగా మద్యం నిలువ చేసి విక్రయిస్తున్నారని అందిన సమాచారం మేరకు దాడులు చేశారు. 50 బీర్‌ల కార్టన్స్, వీటి విలు సుమారు రూ.1.20 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. అక్రమంగా మద్యం విక్రయించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మోకుదెబ్బ క్యాలెండర్ ఆవిష్కరణ

తాండూర్‌లో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మోకుదెబ్బ నాయకులు

తాండూర్, ఫిబ్రవరి 27 : తాండూర్ మండల కేంద్రం ఐబీలో మోకుదెబ్బ జాతీయ క్యాలెండర్ ను రాష్ట్ర అధికార ప్రతినిధి భూసారపు మొండిగౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు తాళ్లపల్లి శంకర్‌గౌడ్, పెరుమాండ్ల భాస్కర్‌గౌడ్, పున్నంగౌడ్, నవీన్‌గౌడ్, మాజీ ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు కడారి రత్నాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజుల పాటు నీటి సరఫరాలో అంతరాయం

హాజీపూర్, ఫిబ్రవరి 27 : మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రంలో మరమ్మతులు చేస్తున్న సందర్భంగా జిల్లాలోని 8 మండలాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని మంచిర్యాల డివిజన్ కార్యనిర్వహక అభియంత కే మధుసూదన్ తెలిపారు. జిల్లాలోని దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్, మందమర్రి, జైపూర్, చెన్నూర్, కోటపల్లి, ఐదు మున్సిపాలిటీలు లక్షెట్టిపేట, మంచిర్యాల, మందమర్రి, నస్పూర్, చెన్నూర్‌లో నేటి నుంచి ఈ నెల 28, మార్చి 1 వరకు మిషన్ భగీరథ నీటి సరఫరాను నిలిపివేస్తామని ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

ఆసిఫాబాద్‌లో ఓటు వేసేందుకు క్యూ కట్టిన ఓటర్లు

మంచిర్యాలటౌన్ : ఓటు వేసేందుకు క్యూలో నిలబడిన మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

బెల్లంపల్లి : పోలింగ్ కేంద్రం వద్ద అధికారులతో మాట్లాడుతున్న మంచిర్యాల డీసీపీ భాస్కర్

ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్

కెరమెరిలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

మంచిర్యాలటౌన్, ఫిబ్రవరి 27: ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల కోసం గురువారం నిర్వహించిన పోలింగ్ మంచిర్యాల పట్టణంలో ప్రశాతంగా ముగిసింది. మంచిర్యాల పట్టణంలోని జడ్పీ బాలుర పాఠశాల, ఆర్‌బీహెచ్‌వీ పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్‌కేంద్రాల వద్ద కాంగ్రెస్, బీజేపీలకు చెందిన మద్దతుదారులతో పాటు పలువురు స్వతంత్ర అభ్యర్థుల మద్దతుదారులు ప్రచారం చేశారు. ఉదయం గంట పాటు మందకోడిగా సాగిన పోలింగ్ ఆ తర్వాత పుంజుకుంది. మధ్యాహ్నం సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద ప్రచారం జోరుగా సాగింది. జడ్పీ బాలుర పాఠశాల పోలింగ్ కేంద్రంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, ఆయన సతీమణి, డీసీసీ అధ్యక్షురాలు సురేఖ, బీజేపీ నాయకుడు రఘునాథ్ వెరబెల్లి, హిందీ హైస్కూల్‌లో మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు విజిత్‌రావు, ఆర్డీవో శ్రీనివాసరావులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం కోసం ఏర్పాటుచేసిన డిగ్రీ కాలేజీ పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ కుమార్ దీపక్ సందర్శించారు. పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో శ్రీనివాసరావు పరిశీలించారు.

హాజీపూర్, ఫిబ్రవరి 27 : హాజీపూర్ మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రంలో మండలంలో 1,352 మంది పట్టభద్రుల ఓటర్లుండగా 1,029మంది, 20 మంది ఉపాధ్యాయ ఓటర్లకు గాను 20 మంది ఓటు వేశారు. తహసీల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ సంధ్యారాణి ఉన్నారు.

జన్నారం, ఫిబ్రవరి 27 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసి మూడు పోలింగ్ కేంద్రంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి మొత్తం 101ఓట్లు ఉండగా అందులో 95 ఓట్లు, పట్టభద్రుల ఓట్లు 1523 ఉండగా 1050 వందల ఓట్లు వేశారు. ఈ కేంద్రాన్ని లక్షెట్టిపేట సీఐ నరేందర్, ఎస్ఐ రాజ వర్ధన్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

సీసీసీ నస్పూర్, ఫిబ్రవరి 27: నస్పూర్‌లోని విలేజ్‌శ్రీరాంపూర్ జడ్పీ పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పట్టభద్రుల ఓట్లు 4254 ఉండగా, 2783 ఓట్లు పోలయ్యాయి. 102 ఉపాధ్యాయుల ఓట్లు ఉండగా 87 మంది ఓటు వేశారు.బీఆర్ఎస్వీ మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షుడు దగ్గుల మధు మొదటి సారిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడంపై

మంచిర్యాలలో ఓటు వేసిన ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు దంపతులు

కాగజనగర్ : ఓటు వేసిన సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు

సంతోషం వ్యక్తం చేశారు.

లక్షెట్టిపేట, ఫిబ్రవరి 27: పట్టణంలోని ప్రభుత్వ జడ్పీ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల పోలింగ్

తిర్యాణి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏఎస్పీ చిత్తరంజన్

దహెగాం :బారులు తీరిన ఓటర్లు

పరిశీలించారు. ఎస్ఐ గోపతి సురేశ్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

దండేపల్లి, ఫిబ్రవరి27: దండేపల్లి మండల కేంద్రంలోని 28వ పోలింగ్ కేంద్రంలో పట్టభద్రుల్లో 912 ఓటర్లుండగా 633 మంది, 29వ పోలింగ్ కేంద్రంలో పట్టభద్రుల్లో 936 ఓటర్లకు గాను 658 మంది ఓటు వేశారు. 21వ పోలింగ్ కేంద్రంలో 83 మంది ఉపాధ్యాయ ఓటర్లకు గాను 79మంది ఓటు వేశారు. ఎస్ఐ తహసినొద్దీన్ ఆధ్వర్యంలో బందోబస్తు చేశారు.

పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల, టీచర్స్ పోలింగ్ కేంద్రాన్ని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పరిశీలించారు. అధికారులతో మాట్లాడి సూచనలు చేశారు. పోలింగ్ ఆలస్యంగా జరుగుతుండడంపై కలెక్టర్ స్పందించి అదనపు టేబుల్ ఏర్పాటు చేయాలని ప్రక్రియను కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం సీపీ శ్రీనివాస్ పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. రామగుండం సీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉన్నట్లు తెలిపారు. ఏసీపీలు, సీఐ లు, ఎస్ఐ లు సిబ్బంది మొత్తం 560 మందితో పటిష్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. వయోభారంతో బాధపడుతున్న వారిని, దివ్యాంగులు కూడా ఓటు వేసే విధంగా తహసీల్దార్ దిలీప్ కుమార్ సహకరించారు. ఎస్ఐ పీ సతీశ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

చెన్నూర్, ఫిబ్రవరి 27: చెన్నూర్ పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు. 1508 మంది పట్టభద్రులు, 98 ఉపాధ్యాయులు ఓటు వేశారు.

కోటపల్లి, ఫిబ్రవరి 27 : కోటపల్లి మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 482 మంది పట్టభద్రుల ఓటర్లకు గాను 334 మంది, 9 మంది ఉపాధ్యాయుల ఓటర్లకు గాను అందరూ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కోటపల్లి పోలింగ్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారిశెట్టి విద్యాసాగర్, ఓటు వేశారు. కోటపల్లి ఎస్ఐ రాజేందర్ ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తును ఏర్పాటు చేశారు.

భీమారం, ఫిబ్రవరి 27 భీమారం మండల

మంచిర్యాలలో వీల్‌చైర్ లేక పోవడంతో ఓటు వేసేందుకు ఇబ్బంది పడుతున్న దివ్యాంగుడు

కేంద్రంలోని స్థానిక జడ్పీ పాఠశాల్లో 297 పట్టభద్రుల ఓటర్లకు గాను 201 మంది, 12 మంది ఉపాధ్యాయ ఓటర్లకు గాను 12 మంది ఓటు హక్కు వవినియోగించుకున్నట్లు తహసీల్దార్ సదానందం తెలిపారు.

మందమర్రి, ఫిబ్రవరి 27: మండల పరిధిలోని మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీలతో పాటు గ్రామీణ ప్రాంత ఓటర్ల సౌకర్యార్థం సింగరేణి పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ ఓటర్లు 221 మందికి గాను 215 మంది, పట్టభద్రులు 4183 ఓటర్లుండగా 2471 మంది ఓటు వేశారు. ఏసీపీ రవికుమార్, మందమర్రి సీఐ శశీధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ బందోబస్తు ఏర్పాటు చేశారు

జైపూర్, ఫిబ్రవరి 27: జైపూర్ ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రంలో 1095 మంది పట్టభద్రులకు గాను 660 మంది ఓటు వేసినట్లు జోనల్ అధికారి అఖిల తెలిపారు. టీచర్ ఎమ్మెల్సీకి 25 మంది ఓటర్లు ఉండగా 24 మంది ఓటు వేశారు. మల్లాగౌడ్ అనే పట్టభద్రుడు ఓటుహక్కు వినియోగించుకునేందుకు రాగా అప్పటికే తన ఓటును ఎవరోవేశారని పోలింగ్ కేంద్రం వద్ద అధికారులను సంప్రదించడంతో టెండరు ఓటు వినియోగించుకునే అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు.

బెల్లంపల్లి, ఫిబ్రవరి 27 : బెల్లంపల్లిలో ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 5,289 మంది పట్టభద్రులకు గాను 3527 మంది, 235 మంది ఉపాధ్యాయ ఓటర్లకు గాను 214 మంది ఓటు వేశారు. బెల్లంపల్లి పన్ టౌన్ సీఐ ఎన్. దేవయ్య బందోబస్తు నిర్వహించారు. మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ పరిశీలించారు. పోలింగ్ బూత్ లలో సరైన వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోలేదని, షామియానాలు సరిగా ఏర్పాటు చేయలేదని పట్టభద్రులు అసహనం వ్యక్తం చేశారు.

దండేపల్లిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

కాసిపేట, ఫిబ్రవరి 27 : కాసిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికల్లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి 461 పురుషులకు గాను 333 మంది, మహిళలు 301 మంది ఉండగా 200 మంది వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పురుషులు 10, మహిళలు ఆరుగురు ఉండగా పురుషులు 9, మహిళలు ఆరుగురు ఓటు వేశారు. ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్త్ ఏర్పాటు చేశారు.

కన్నెపల్లి, ఫిబ్రవరి 27 : కన్నెపల్లి, భీమిని మండలాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. కన్నెపల్లి మండలంలో 176 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లకు గాను 135 మంది, అలాగే నలుగురు ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. భీమిని మండలంలో 146 మంది గ్రాడ్యుయేట్లకు గాను 106 మంది, ఇద్దరు ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాలను తాండూర్ సీఐ కుమారస్వామి పరిశీలించారు.

తాండూర్, ఫిబ్రవరి 27 : తాండూర్ మండల వ్యాప్తంగా 885 మంది పట్టభద్రుల ఓటర్లకు గాను 614 మంది, 31 మంది ఉపాధ్యాయ ఓటర్లకు గాను 29 మంది ఓటు వేశారు. పోలింగ్ కేంద్రాన్ని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పర్యవేక్షించారు. తాండూర్ సీఐ కుమారస్వామి ఆధ్వర్యంలో ఎస్ఐ కిరణ్ కుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు. తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్ డిప్యూటీ తహసీల్దార్ వీవీఆర్‌కేడీ ప్రసాద్, ఎంపీడీవో శ్రీనివాస్ పోలింగ్‌ను పరిశీలించారు.

వేమనపల్లి, ఫిబ్రవరి 27 : మండలంలో పట్టభద్రుల ఓటర్లు 167కు గాను 127 మంది, ఉపాధ్యాయ ఓటర్లు 8కి గాను 8 మంది ఓటు వేశారని అధికారి తిరుపతి తెలిపారు.

ఆసిఫాబాద్ జిల్లాలో..

బెజ్జూర్, ఫిబ్రవరి 27 : మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో 317 ఓటర్లుండగా 232 మంది, 13 ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా మొత్తం 12 మంది వినియోగించుకున్నారని అధికారి ప్రవీణ్ తెలిపారు.

దహెగాం, ఫిబ్రవరి 27: మండలంలో 232 మంది పట్టభద్రుల ఓటర్లకు గాను 161 మంది ఓటు వేశారు. పది మంది ఉపాధ్యాయ ఓటర్లతో ఏడుగురు ఓటు వేసినట్లు పోలింగ్ అధికారి ప్రణిత్ తెలిపారు. పోలింగ్ కేంద్రాన్ని కాగజ్‌నగర్ రూరల్ సీఐ శ్రీనివాస్ సందర్శించారు.

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 27: కాగజ్‌నగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రంలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఓటర్లు 2334 ఉండగా 1626 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం కన్వీనర్ రావీ శ్రీనివాస్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు తుమ్మ రమేశ్ తదితరులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. దివ్యాంగులు సైతం పోలింగ్‌కి తరలి వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకొని ఆదర్శంగా నిలిచారు. కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం పట్టణ సీఐ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

చింతలమానేపల్లి, ఫిబ్రవరి 27: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో ఉపాధ్యాయుల ఓట్లు నాలుగు పోలయ్యాయి. పట్ట భద్రుల ఓట్లు 266 ఉండగా 227 పోలైనట్లు తహసీల్దార్ మునవర్ షరీఫ్, ఎస్ఐ ఇస్లావత్ నరేశ్ తెలిపారు. జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు, సీఐ ముత్యం రమేశ్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఎస్ఐ ఇస్లావత్ నరేశ్ ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

కౌటాల, ఫిబ్రవరి 27 : మండలంలో 393 మంది గ్రాడ్యుయేట్స్ ఓటర్లు ఉండగా 291 మంది, ఉపాధ్యాయ ఓటర్లు 25 మంది ఉండగా 23 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు.

కెరమెరి, ఫిబ్రవరి 27: మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో పోలింగ్ కేంద్రంలో మొత్తం 216 మంది ఓటర్లు ఉండ గా, 162 మంది పట్టభద్రులు, 16 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, ఏఎస్పీ చిత్తరంజన్, తహసీల్దార్ దత్తు ప్రసాద్‌రావు పరిశీలించారు.

జైనూర్, ఫిబ్రవరి 27: జైనూర్ మండలంలో 143 మంది పట్టభద్రుల ఓటర్లకు గాను 114 మంది, 18 ఉపాధ్యాయులు ఓటు వేశారని ఆధికారి రాములు నాయక్ తెలిపారు. జైనూర్ పోలింగ్ కేంద్రానికి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ సందర్శించి పలు సూచనలు చేశారు.

రెబ్బెన, ఫిబ్రవరి 27: పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు రెబ్బెనలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో 727 పట్టభద్రుల ఓటర్లుకు గాను 561 ఓట్లు పోలయ్యాయి. 29 ఓట్లకు 28 ఉపాధ్యాయ ఓటర్లు ఓటు వేసినట్లు రెబ్బెన తహసీల్దార్ రామ్మోహన్‌రావు తెలిపారు. రెబ్బెన సీఐ బుద్ధే స్వామి, ఎస్ఐ చంద్రశేఖర్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

సిర్పూర్(యూ), ఫిబ్రవరి 27: మండలంలో మొత్తం 41 మంది పట్టభద్రుల ఓటర్లకు గాను 34 మంది, 8 మంది ఉపాధ్యాయ ఓటర్లకు గాను ఏడుగురు ఓటు వేశారని తహసీల్దార్ ఉదయకుమార్ తెలిపారు.

తిర్యాణి, ఫిబ్రవరి 27: మండలకేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 20 మంది ఉపాధ్యాయ ఓటర్లకు గాను 19 మంది, 223 మంది పట్టభద్రుల ఓటర్లకు గాను 168 మంది ఓటు హక్కును వినియోగించున్నారని తహసీల్దార్ సూర్యప్రకాశ్‌రావు తెలిపారు. రెబ్బెన సీఐ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. అదనపు ఎస్పీ చిత్తరంజన్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట రెబ్బెన సీఐ బుద్ధే స్వామి, తిర్యాణి ఎస్ఐ శ్రీకాంత్, ఎన్నికల నిర్వాహణ అధికారులున్నారు.

లింగాపూర్, ఫిబ్రవరి 27: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 14 మంది ఉపాధ్యాయ ఓటర్లకు గాను 10 మంది, 107 మంది పట్టభద్రుల ఓటర్లకు గాను 86 మంది ఓటు వేశారని ఎన్నికల అధికారి పైడి రాజు తెలిపారు. ఎస్ఐ గంగన్న ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. జైనూర్ సీఐ రమేశ్ సందర్శించి, పరిశీలించారు. ఎన్నికల అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

తాండూర్ లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ రవికుమార్

కోటపల్లి : ఓటర్లతో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారిశెట్టి విద్యాసాగర్

రెబ్బెన : హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రంలో బారులు తీరిన ఓటర్లు

ఎండిన మొక్కలకు నీళ్లు !

భీమారం, ఫిబ్రవరి 27 : భీమారం మండల కేంద్రంలోని ఇప్పల బొగుడ నుంచి స్థానిక కస్తూర్బాగాంధీ పాఠశాల శివారు ప్రాంతంలో ఉన్న రహదారిపై డివైడర్ మధ్యలో గతంలో రోడ్డు కాంట్రాక్టర్ మొక్కలు నాటారు. వాటిని పట్టించుకోకపోవడంతో ఎండిపోయే దశకు చేరుకున్నాయి. ఎండిపోయిన మొక్కలకు గురువారం మధుకాన్ కంపెనీకి చెందిన సిబ్బంది లారీతో నీళ్లు పోయడంతో స్థానికుల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. ఎండిన మొక్కలను తొలిగించి వాటి స్థానంలో మళ్లీ కొత్త మొక్కలు నాటాల్సిన గుత్తేదారులు ఎండిన వాటికే నీళ్లు పోయడంతో మండిపడ్డారు.

భీమారంలో ఎండిపోయిన మొక్కలకు నీరు పడుతున్న సిబ్బంది

వాలీబాల్ విజేతలకు బహుమతుల ప్రదానం

తిర్యాణి, ఫిబ్రవరి 27: మహాశివరాత్రి పండుగ